# MOJERLA LIFT IRRIGATION PROJECT- INAUGURAL CEREMONY

## PROGRAM AT A GLANCE

| | | |
|---|---|---|
| Name of the program | : | *Mojerla Lift Irrigation Project- Inauguration* |
| Location | : | Mojerla Village, Peddamandadi mandal, Wanaparthy |
| Date | : | **March 05, 2022** |
| Number of projected beneficiaries | : | 1000+ farmers |
| Targeted land area to be irrigated | : | 1030 acres |
| Total Project Cost | : | **Rs.1,80,00,000/-** |
| Main Sponsor | : | **Aurobindo Pharma Foundation** (INR 1.50 Crore) |
| Co-Sponsor | : | **Re Sustainability Ltd.** (INR 0.30 Crore) |
| Implemented by | : | Ramky Foundation |

## OVERVIEW OF THE PROGRAM

A prestigious lift irrigation project carried out by **Aurobindo Pharma Foundation** & **Re Sustainability Ltd.** at Mojerla Village, Wanaparthy District was inaugurated by the Minister of Agriculture, Telangana state, **Sri. S.Niranjan Reddy** along with **Mr. Sadanand Reddy**, Head- Aurobindo Pharma Foundation and **Mr. MV Ramireddy**, President- Ramky Foundation. This Project will engance the physical access to water for farms and expand the cultivable area under assured irrigation, thus positively impacting the agricultural landscape of the village and is a boon for the people of Mojerla.

## EXECUTIVE SUMMARY

The residents of the Mojerla village had been facing severe drought problems, and there was not enough water for irrigation. As a result, the crops could not sustain and there was a tremendous growth of weed all over. Identifying the problem, the Minister of Agriculture, **Shri S.Niranjan Reddy** requested **Aurobindo Pharma Foundation** and **Re Sustainability Ltd.** to take an initiative in this regard. Both the organizations then came forward to extend their support. This led to signing of an MOU between Aurobindo Pharma Foundation and Re Sustainability Ltd.'s implementing partner **Ramky Foundation**.

In order to improve the socio-economic conditions of the Mojerla and the surrounding villages, **Aurobindo Pharma Foundation** has contributed **INR 1.50 crores** & is the **Main Sponsor** of the project while **Re Sustainability Ltd.** contributed the remaining amount of INR **0.30 Crores** & is the **co-sponsor** of the project. The project was implemented through **Ramky Foundation** within a short span of **3 months**.

## BRIEF WORKING MECHANISM OF THE LIFT IRRIGATION PROJECT

The water is to be drawn from a main inlet pond (***Sankara Samudram***) situated along the perimeters of the village via the lift irrigation mechanism. The water from the inlet pond is then to be taken over the hilly terrains via the pipelines that are to be installed over the region. The estimated length of the pipelines all the way is around **3.30 KM.** The pumps outlet will be directed towards the two ponds (*Bhagavanth Reddy Kunta and Chinthala Kunta*) that are situated in the villages. Mojerla village has a net sown area of 350.9 hectares with an irrigated area of 143.3 hectares.

## THE EVENT

The Inauguration event went on very well at Mojerla village in Wanaparthy dist. It got to witness a massive turnout of 600+ people from the Mojerla village as well as its surrounding villages.

Minister of Agriculture of Telangana State, Sri. S.Niranjan Reddy congratulated the two involved organizations on the successful completion of this project that is projected to help thousands of farmers and their extended families.

The project was completed in just a span of 3 months, which was not very easy to achieve considering the geography of the targeted project area. Thus, it shows the commitment and dedication of **Aurobindo Pharma Foundation** and **Re Sustainability Ltd.** towards concrete visions about Environment and Sustainability.

Finally, the elderly residents of the villages conveyed their sincere gratitude as well their blessings to the organizations for such a feat. and this corporate philanthropy.

## Photo Gallery























AUROBINDO PHARMA FOUNDATION

Sustainability
Implemented by Ramky Foundation

# Media Coverage


Singireddy Niranjan...
3,485 Tweets

Tweets | Tweets & replies | Media | Likes

KTR and 9 others

2 13 60

Singireddy Niranjan Reddy @... · 20m
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అంకాయపల్లి తండాలో రూ. 4.52 కోట్ల తో నాబార్డు చేపట్టిన "మా తోట- గిరిజన అభివృద్ధి పథకం" ప్రాజెక్ట్ ను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి @SingireddyTRS గారు

TRS Party and Collector Wanaparthy

11


పెద్దమందడి మండలం మోజెర్లలో మినీ లిఫ్ట్ ను ప్రారంభించిన మంత్రి నిరంజన్ రెడ్డి

## మోజెర్ల మినీ లిఫ్ట్ ప్రారంభం

- దొంగరాళ్ల గుట్ట వద్ద మరో మినీ లిఫ్ట్
- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

**పెద్దమందడి, వెలుగు:** ప్రతి రైతు ఇంట్లో ఆనందం చూడాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. శనివారం పెద్దమందడి మండల పరిధిలోని మోజెర్ల శారగట్టు మినీ లిఫ్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 1.50 కోటి ఎకరాల భూమిని సాగులో ఉండగా.. 92 శాతం మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నారన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, నియోజకవర్గంలో ఇప్పటికే 60 మినీ లిఫ్ట్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. అరబిందో ఫార్మా సీఎస్ఆర్ నిధులు రూ.1.50 కోట్లు, రాంకీ రూ.30 లక్షలతో 3.5 కిలోమీటర్ల మేర మోజెర్ల శారగట్టు పైపులైన్ నిర్మాణం చేపట్టామన్నారు. నాలుగు కుంటలు, ఒక చెరువుకు నిరంతరంగా నీటిని లిఫ్ట్ చేసి 600 ఎకరాలకు సాగు నీరు ఇస్తామని చెప్పారు. అలాగే దొంగ రాళ్లగుట్ట ప్రాంతంలో 300 ఎకరాలకు నీళ్లిచ్చేందుకు మరో మినీ లిఫ్ట్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, ఎంపీపీ మేఘరెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్ పాల్గొన్నారు.


## వనపర్తి సభ చరిత్రలో నిలవాలి

- సీఎం షెడ్యూల్‌లో స్వల్ప మార్పు
- వనపర్తిలోనే కర్నెతండా లిఫ్టుకు శంకుస్థాపన
- ఏప్రిల్ తర్వాత కొత్త పింఛన్లు
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- బుగ్గపల్లితండా, శారాగట్టు మినీ లిఫ్ట్‌లు ప్రారంభం

**అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నాం..**

కానాయపల్లి శంకరసముద్రం వద్ద స్విచ్ ఆన్ చేసి మోటార్లను ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# రైతుకు సాగునీరే సర్వస్వం



లిఫ్ట్ వద్ద నీటిని పరిశీలిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, అరబిందో ఫార్మ, రాంకీ సంస్థ ప్రతినిధులు

- మినీ లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రారంభించిన మంత్రి నిరంజన్‌రెడ్డి
- అరబిందో ఫార్మా సహకారంతో రూ.1.50 కోట్ల వ్యయంతో లిఫ్ట్ పనులు పూర్తి
- 3.5 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం

**కొత్తకోట రూరల్ (పెద్దమందడి):** మండలంలోని మోజర్ల శివారులో 'అరబిందో ఫార్మా ఫౌండేషన్' రాంకీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ నిత్యానందరెడ్డి, సదానందరెడ్డి, రాంరెడ్డితో కలిసి ప్రారంభించారు. పూలు చల్లి గంగమ్మకు పూజలు చేశారు. అంతకుముందు బుగ్గపల్లి తండాల్లో మినీ లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ 3.5 కిలోమీటర్ల పొడవున ఏర్పాటు చేసిన పైప్‌లైన్ నిర్మాణ వ్యయానికి అరబిందో ఫార్మా రూ.1.5కోట్లు, రాంకీ సంస్థ రూ.30లక్షల వ్యయంతో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎత్తిపోతల నిర్వహణను రైతులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సాగునీటి తరలింపునకు ఆరుమోటార్లు ఏర్పాటు చేసి నాలుగు కుంటలు, ఒక చెరువుకు నిరంతరంగా నీళ్లు విడుదల చేస్తామన్నారు. సాగునీరు అందని ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలన్న సదుద్దేశంతోనే ఈ లిఫ్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. రైతులందరు సంఘటితంగా సాగునీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. లాభదాయక వ్యవసాయాన్ని చేసి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత వ్యవసాయ క్షేత్రాలకు తగినంతగా నీరు లభించడంతో పాటు అదనంగా మరికొన్ని ఎకరాలు సాగులోకి రానున్నాయని మంత్రి తెలిపారు. మోజర్ల గ్రామంతో పాటు పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల్లో సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చాలనే ఉద్దేశంతో తమ ఫౌండేషన్ రూ.1.50కోట్లు అందించిందని, 'రాంకీ ఫౌండేషన్'తో కలిసి కేవలం నాలుగు నెలల్లో ప్రాజెక్టును అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. ప్రస్తుతం బోరు, బావులు, ట్యూబ్ వెల్స్ ద్వారా ఇక్కడ పంటలను సాగు చేస్తున్నారని, ఈ ప్రాజెక్టుతో నీటి కొరత తగ్గుతుందన్నారు. ఈ ప్రాజెక్టు కింద 1,080 ఎకరాల భూమి సాగు చేయవచ్చన్నారు. ఈ లిఫ్ట్ ద్వారా మోజర్ల గ్రామంతో పాటు 23 గ్రామాలలోని వెయ్యి మందికి పైగా రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీపీ మేఘారెడ్డి, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, రజాప్రకాష్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ రఘుప్రసాద్, నాగేంద్రయాదవ్, ఐ.సత్యారెడ్డి, విట్టా శ్రీనివాస్‌రెడ్డి, మన్యప్పరెడ్డి, రామకృష్ణారెడ్డి, తిరుపతయ్యయాదవ్, కవిత, లక్ష్మి, భారతి, ఆంజనేయులు, సత్యారెడ్డి, తిరుపతయ్య ఉన్నారు.



మన ఊరు - మన బడి కార్యక్రమ ప్రారంభోత్సవ పైలాన్ పనులను పరిశీలిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# బడిలోనే భవిష్యత్తు

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకు ప్రభుత్వం దృష్టి
- విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందించేలా చర్యలు
- మన ఊరు - మన బడితో ప్రభుత్వ బడులకు కొత్తరూపు
- 8న జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ పాఠశాలలో మన ఊరు - మన బడిని ప్రారంభించనున్న సీఎం కేసీఆర్
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా అధికారులు

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ క్రమంలో మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని అమలుచేయనుంది. ఈ కార్యక్రమాన్ని ఈనెల 8న సీఎం కేసీఆర్ వనపర్తి జిల్లాలో ప్రారంభించనున్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ పాఠశాలలో మన ఊరు - మన బడి ప్రారంభోత్సవ పైలాన్‌ను సీఎం కేసీఆర్ ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. మరోవైపు మన ఊరు - మన బడి కింద జిల్లాలో తొలి విడతలో 183 పాఠశాలలను ఎంపిక చేశారు. ఈ పాఠశాలల్లో 12 రకాల వసతులను కల్పించనున్నారు. ఈ కార్యక్రమంతో ఇన్నాళ్లు సమస్యలతో సతమతమవుతున్న పాఠశాలలు కొత్తరూపును సంతరించుకోనున్నాయి. విద్యార్థులకుసైతం వసతి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుంది. ప్రభుత్వం నిర్ణయంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వనపర్తి, ప్రభ న్యూస్ :

6లో..

రైతులకు సాగు...
చెరువులు, కుంటల్లో పు...
వారు చేసుకుంటారని రాష్ట్ర వ...
నిరంజన్‌రెడ్డి అన్నారు. పెద్దమందడి...
శారగుట్ట వద్ద కానాయపల్లి శంకర స...
ఏర్పాటుచేసిన మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల...
సదానందరెడ్డి, రామ్‌రెడ్డిలతో కలిసి మంత్రి...
బయటికి వదిలిన నీటికి పూలుచల్లి గంగమ్మకు...

- చెరువుల్లో, కుంటల్లో పుష్కలంగా నీరుంటే వారిపని వారుచేసుకుంటారు
- అరబిందో ఫార్మా రాంకీ సంస్థల సహకారంతో మినీ లిఫ్ట్ ప్రారంభం
- ఎత్తిపోతల

అన్నదా...
సాగు...

ఆంధ్రప్రభ Sun, 06 March 2022 https://epaper.prabhanews.com/c/66698728

# రైతుకు సాగునీరే సర్వస్వం



**మొదటిపేజీ తరువాయి** :ఈసందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ 3.5 కిలో మీటర్ల పొడవున ఏర్పాటు చేసిన పైప్‌లైన్ నిర్మాణ వ్యయానికి అరబిందో ఫార్మా 1.5 కోట్లు రాంకీ సంస్థ 30 లక్షలతో పనులు త్వరిగతిన పూర్తి చేసుకున్నామని చెప్పారు. ఎత్తిపోతల నిర్వహణను రైతులు జాగ్రత్తగా చూసుకోవాలని సాగునీటి తరలింపుకు ఆరు మోటార్లు ఏర్పాటు చేసి నాలుగు కుంటలు, ఒక చెరువుకు నిరంతరంగా నీళ్లు వదలనున్నట్లు ఆయన తెలిపారు. సాగునీరు అందని ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలన్న తాపత్రయంతోనే ఈ లిఫ్ట్‌ను ఏర్పాటు చేశానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెగారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజాప్రకాశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రఘుప్రసాద్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు సత్యారెడ్డి, విట్టా శ్రీనివాస్‌రెడ్డి, మోజెర్ల సర్పంచ్ సునీత, తిరుపతయ్యయాదవ్, బుగ్గపల్లి తండా సర్పంచ్ కవిత, మద్దిగట్ల సత్యారెడ్డి, జానకి రాములు, గట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య Sun, 06 March 2022 epaper.suryaa.com/c/66639030

AUROBINDO PHARMA FOUNDATION

Sustainability
Implemented by Ramky Foundation

# రైతుకు సాగునీరే సర్వస్వం

వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



అరబిందో ఫార్మా, రాంకీ సహకారంతో మినీ లిఫ్ట్ ప్రారంభం...

# రైతుకు సాగునీరే సర్వస్వం

- అరబిందో ఫార్మా, రాంకీ సంస్థల సహకారంతో మినీ లిఫ్ట్ ప్రారంభం
- ఎత్తిపోతల నిర్వహణను రైతులు జాగ్రత్తగా చూసుకోవాలి
- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి



ప్రారంభిస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



లిఫ్ట్ ను పరిశీలిస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ఆంధ్రప్రభ Sun, 06 March 2022

# వనపర్తి సభ చరిత్రలో నిలవాలి

- సీఎం కేసీఆర్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పు
- వనపర్తిలోనే కర్నెతండా లిఫ్ట్‌కు శంకుస్థాపన
- ఏప్రిల్ తర్వాత కొత్త పింఛన్లు
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- బుగ్గపల్లితండా, శారాగట్టు మినీ లిఫ్ట్‌లు ప్రారంభం



400కేవీ టవర్ ఎక్కి నిరసన తెలుపుతున్న గిరిజన మహిళ

వనపర్తిలో ఈనెల 8న నిర్వహించే సీఎం సభ చరిత్రలో నిలిచిపోవాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. శనివారం టీఆర్‌ఎస్ శ్రేణులు ప్రజా ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనలో స్వల్ప మార్పు చేసినట్లు వెల్లడించారు. కర్నెతండా లిఫ్ట్‌ను వనపర్తిలోనే శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఇదిలా ఉండగా మంత్రి పెద్దమందడి మండలంలోని బుగ్గపల్లితండాలో మినీ లిఫ్ట్, మోజెర్ల గ్రామంలోని అరబిందో ఫార్మా సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన శారాగట్టు మినీ లిఫ్ట్‌ను ప్రారంభించారు. అనంతరం అనకాయపల్లి తండాలో 'మా తోట' గిరిజన అభివృద్ధి పథకానికి శ్రీకారం చుట్టారు.

- వనపర్తి, మార్చి 5 (నమస్తే తెలంగాణ)/పెద్దమందడి

మిగతా పేజీలో...



మోజెర్ల లిఫ్ట్‌ను ప్రారంభించి సాగునీటికి పూజలు చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# పది మందికి పనికొచ్చే పనులు చేస్తాం

## మంత్రి నిరంజన్ రెడ్డి



**దిశ, వనపర్తి:** తెలంగాణ సర్కారు పది మందికి పనికొచ్చే పనులు చేస్తదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మోజెర్ల, బుగ్గపల్లి తండా లలో రూ. 2.20 కోట్లతో నిర్మించిన మినీ లిఫ్టులు, అనకాయపల్లి తండాలో చెక్ డ్యామ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో సుమారు 60 మినీ లిఫ్టులను ఏర్పాటు చేసి రైతులకు సాగునీరందించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. మోజెర్ల లిఫ్ట్ కు సహకరించిన అరబిందో, రాంకీ ఫౌండేషన్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు సదానంద రెడ్డి, రామి రెడ్డి, రాంకీ ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు రామ్ మాధవ్, శ్రావణి రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

దిశ Sun, 06 March 2022
https://epaper.dishadaily.com/c/66638

# రైతుకు సాగునీరే సర్వస్వం

- రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి నిరంజన్‌రెడ్డి
- అరబిందో ఫార్మా, రాంకీ సంస్థల సహకారంతో మినీ లిఫ్ట్ ప్రారంభం

నవతెలంగాణ -పెద్దమందడి

రైతులకు సాగునీరే సర్వస్వమని, చెరువులు కుంటల్లో పుష్కలంగా నీరు ఉంటే వారి పని వారు చేసుకుంటారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. పెద్దమందడి మండలం మోజెర్ల గ్రామ శివారులోని శారగుట్ట వద్ద కానాయపల్లి శంకర సముద్రం రిజర్వాయర్ ను అనుసంధానం చేస్తూ అరబిందో ఫార్మా, రాంకీ సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన మినీ లిఫ్ట్ ఇరిగేషన్‌ను మంత్రి అరబిందో ఫార్మా, రాంకీ సంస్థల ప్రతినిధులు సదానందరెడ్డి, రామ్‌రెడ్డిలతో కలిసి శనివారం ప్రారంభించారు. అంతకుముందు బుగ్గపల్లి తండాలో మినీ లిఫ్ట్ ఇరిగేషన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ 3.5 కిలోమీటర్ల పొడవున ఏర్పాటు



చేసిన పైప్‌లైన్ పనులకు అరబిందో ఫార్మా రూ.1.5 కోట్లు, రాంకీ సంస్థ రూ.30 లక్షలు అందజేశాయన్నారు. ఎత్తిపోతల నిర్వహణ రైతులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సాగు నీరు అందని ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలన్న తాపత్రయంతోనే ఈ లిఫ్ట్ ను ఏర్పాటు చేశామన్నారు. రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకుంటూ లాభదాయక వ్యవసాయం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం అనకాపల్లి తాండా శివారులో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మోజెర్ల సర్పంచ్ సునీత తిరుపతయ్య యాదవ్, బుగ్గపల్లి తండా సర్పంచ్ కవిత, అనకాపల్లి తండా సర్పంచ్ లక్ష్మీ రామదాస్, అమ్మపల్లి సర్పంచ్ రమేష్, ఎంపీపీ మెగా రెడ్డి జిల్లా రైతు బంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు వేణు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ Sun, 06 March 2022 https://epaper.navatelangana.com/c/66639265

---

...ట్లు పూర్తిచేసిన జిల్లా అధికారులు

యాప్సిస్ భాష
వివరాలు 12లో..

6 లో..

రైతులకు సాగునీరే సర్వస్వమని, చెరువులు, కుంటల్లో పుష్కలంగా నీరు ఉంటే వారిపని వారు చేసుకుంటారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ శివారులోని శారగుట్ట వద్ద కానాయపల్లి శంకర సముద్రం రిజర్వాయర్‌ను అనుసంధానం చేస్తూ ఏర్పాటుచేసిన మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను అరబిందో ఫార్మా, రాంకీ సంస్థల ప్రతినిధులు సదానందరెడ్డి, రామ్‌రెడ్డిలతో కలిసి మంత్రి శనివారం ప్రారంభించారు. మోటార్ల ద్వారా బయటికి వదిలిన నీటికి పూలుచల్లి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

## అన్నదాతకు సాగునీరే సర్వస్వం

- చెరువుల్లో, కుంటల్లో పుష్కలంగా నీరుంటే వారిపని వారుచేసుకుంటారు
- అరబిందో ఫార్మా, రాంకీ సంస్థల సహకారంతో మినీ లిఫ్ట్ ప్రారంభం
- ఎత్తిపోతల నిర్వహణను రైతులు జాగ్రత్తగా చూసుకోవాలి
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



లిఫ్ట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

ఆంధ్రప్రభ Sun, 06 March 2022 https://epaper.prabhanews.com/c/66638758

---

